https://teluguislam.net



# సిఫారసు దారులు

**37వ అంశం:** అందరికంటే ముందు దైవప్రవక్త (సల్లం) సిఫారసు చేస్తారు.

عَنْ أَبِي سَعِيدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ (( أَنَا سَيِّدُ وُلْدِ آدَمَ وَلاَ فَخْرَ وَأَنَا أَوَّلُ مَنْ تَنْشَقُّ الْأَرْضُ عَنْهُ يَوْمَ الْقِيَامَةِ وَلَا فَخْرَ وَأَنَا أَوَّلُ شَافِعٍ وَأَوَّلُ مُشَفَّعٍ وَلَا فَخْرَ وَلِوَاءُ الْحَمْدِ بِيَدِي يَوْمَ الْقِيَامَةِ وَلَا فَخْرَ))

رَوَاهُ ابْنُ مَاجَةَ (1) (صحيح)

హ(జత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు:

"ప్రళయ దినాన నేను యావత్తు ఆదం సంతతికి నాయకునిగా ఉంటాను. అందరి కంటే ముందు నా సమాధి తెరువబడుతుంది. నేను నా గొప్పదనం గురించి చెప్పుకోవటం లేదు (వాస్తవాన్ని తెలియజేస్తున్నాను). అంతే కాదు, అందరికంటే ముందు నేను సిఫారసు చేస్తాను. అందరికన్నా ముందు నా సిఫారసే ఆమోదించ బడుతుంది. నేను నా గొప్పదనం గురించి చెప్పుకోవటం లేదు. ప్రళయదినాన స్తోత్రపతాకం నా చేతుల్లోనే ఉంటుంది. ఇవి గొప్పలు కావు." (ఇబ్నెమాజా-సహీహ్)★

గమనిక: ప్రళయదినాన ప్రతి ప్రవక్తకూ ఒక పతాకం ఇవ్వబడుతుంది. ఆ పతాకాల చుట్టూ ఆయా ప్రవక్తల అనుచర సమాజాలు సమీకరించబడి ఉంటాయి. ముహమ్మద్ (సల్లం) శుభహస్తాల్లో "లివావుల్ హమ్ద్" అనే పేరుగల పతాకం ఉంటుంది. అది ఇతర పతాకాలన్నిటికన్నా ఎత్తుగా ఉంటుంది.

**38వ అంశం:** దైవప్రవక్త (సల్లం) సిఫారసు అనంతరం ఇతర దైవప్రవక్తలు, దైవదూతలు, విశ్వాసులు సిఫారసు చేస్తారు.

عن ابي سعيد ن الخدرى رضى الله عنه قال قال رسول الله ﷺ فيقول الله عزوجل شفعت الملائكة و شفع النبيون و شفع المؤمنون و لم يبق إلا ارحم الراحمين فيقبض قبضة من النار فيخرج منها قوما لم يعملوا خيرا قط)) رواه مسلم (1)

హ(జత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి)కథనం ప్రకారం ప్రళయదినాన దేవుడు ఇలా అంటాడని దైవప్రవక్త (సల్లం) తెలియజేశారు:

---

★ సహీహ్ సుననె ఇబ్నెమాజ 4308వ హదీసు

https://teluguislam.net



"నా దూతలు సిఫారసు చేశారు. ప్రవక్తలు కూడా సిఫారసు చేశారు. విశ్వాసులూ సిఫారసు చేశారు. ఇక ఎవరూ మిగల్లేదు ఒక్క కరుణామయులలోకెల్లా గొప్పవాడు (అంటే నేను) తప్ప".

అలా అని దేవుడు నరకం నుండి తన పిడికిలి నిండా మానవుల్ని పట్టుకొని బయటికి తీస్తాడు. వారు (జీవితంలో) ఒక్క మంచి పనయినా చేసి ఉండరు. (ముస్లిం)★

గమనిక: దైవప్రవక్తలు, దైవదూతలు, మహాత్ములు, అమరవీరులు మొదలగు వారి గౌరవోన్నతుల్ని ఇనుమడింపజేయటానికి వారికి సిఫారసు చేసే అవకాశాన్ని కల్పించటం జరుగుతుంది. ఆ సమయంలో దైవప్రవక్తలు తమ తమ అనుచర సమాజాల గురించి సిఫారసు చేస్తారు. అమరవీరులు తమ బంధుమిత్రుల గురించి సిఫారసు చేస్తారు. మరి దైవదూతలు ఎవరి గురించి సిఫారసు చేస్తారు? అంటే - ఇతర సిఫారసుదారులు తమ సంబంధీకుల గురించి సిఫారసు చేసినట్లుగా బహుశా వారు కూడా ప్రపంచంలో తమతో సంబంధమున్న వారి గురించి సిఫారసు చేయవచ్చు. ఉదా: ఒక మనిషి రక్షణ నిమిత్తం నియమించబడిన దైవదూతలు ఆ మనిషి గురించి సిఫారసు చేస్తారు. అదే విధంగా ఫజ్ర్, అస్ర్ నమాజులకు హాజరయ్యే దైవదూతలు ఆయా నమాజులకు హాజరయిన మానవుల గురించి సిఫారసు చేస్తారు. (వాస్తవం అల్లాహ్‌కు తెలుసు.)

## 39వ అంశం: ఒక అమరగతుడు (షహీద్) తన దగ్గరి బంధువుల్లో నుండి డెబ్భైమంది గురించి సిఫారసు చేస్తాడు.

عَنِ الْمِقْدام بْن مَعْدِيكرب عَنْ رَسُول الله ﷺ قال (( للشَهيد عنْد الله ستُّ خِصَال يغْفِرُ لَهُ فِي أَوَّل دُفْعَةٍ مِنْ دَمه ويرى مقْعدهُ من الْجنة وَيُجَارُ مِنْ عذاب الْقبْر ويأْمنُ مِنَ الْفزعِ الْأَكْبر وَيُحلى حُلَّة الْإيمان ويزوّج من الْحُور الْعِينِ ويُشفّعُ في سبْعِينَ إنْسَانًا مِنْ أَقَاربه )) رواه ابْن ماجة (صحيح)

హజ్రత్ మిఖ్‌దామ్ బిన్ మాదీకరిబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: అమరవీరునికి దేవుని దగ్గర ఆరు విశిష్టతలు లభిస్తాయి.

1) అతని నెత్తురు భూమిమీద పడగానే దేవుడు అతని పాపాలన్నిటినీ మన్నించేస్తాడు.

2) స్వర్గంలో అతనికి తన (కోసం నిర్మించబడిన) ఇల్లు చూపెట్టడం జరుగుతుంది.

3) అతను సమాధియాతన నుండి రక్షించబడతాడు.

4) ప్రళయదినాన (కలిగే) ఆందోళన బారి నుండి సురక్షితంగా ఉంటాడు.

5) అతనికి విశ్వాస దుస్తులు తొడిగించటం జరుగుతుంది. విశాలమైన నేత్రాలుగల స్వర్గకన్యతో వివాహం చేయటం జరుగుతుంది.

---

★ సహీహ్ ముస్లిం విశ్వాసాల ప్రకరణం

https://teluguislam.net



6) ప్రళయదినాన తన దగ్గరి బంధువుల్లో నుండి డెబ్భై మంది గురించి సిఫారసు చేసే హక్కు ఇవ్వబడుతుంది. (ఇబ్నెమాజా-సహీహ్)[1]

**40వ అంశం : దైవప్రవక్త (సల్లం) అనుచర సమాజంలోని కొంతమంది మహాత్ములకు కూడా సిఫారసు చేసే అనుమతి లభిస్తుంది.**

عَنْ عَبْدِ اللهِ بْنِ شَقِيقٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ ((يَدْخُلُ الْجَنَّةَ بِشَفَاعَةِ رَجُلٍ مِنْ أُمَّتِي أَكْثَرُ مِنْ بَنِي تَمِيمٍ قِيلَ يَا رَسُولَ اللهِ ﷺ سِوَاكَ ؟ قَالَ سِوَايَ.)) رَوَاهُ التِّرْمِذِيُّ (صحيح)

దైవప్రవక్త (సల్లం)ఇలా అంటుండగా తాను విన్నానని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ షఖీఖ్(రజి) తెలియజేశారు : నా అనుచర సమాజంలోని ఒక వ్యక్తి సిఫారసు మూలంగా బనూతమీమ్ తెగవారి కన్నా ఎక్కువమంది స్వర్గంలోకి ప్రవేశిస్తారు."

అది విని అనుచరులు, "దైవప్రవక్తా! మీరు కాకుండా ఇంకో వ్యక్తా అతను?" అని సందేహపడగా, "అవును, ఇంకొకతను" అని ఆయన సమాధానమిచ్చారు. (తిర్మిజీ-సహీహ్)[2]

**41వ అంశం : విశ్వాసులు తాము స్వర్గంలోకి ప్రవేశించిన తరువాత తమ బంధుమిత్రులు, సన్నిహితుల గురించి సిఫారసు చేసి వారిని నరకం నుండి రక్షిస్తారు.**

عَنْ اَبِيْ سَعِيْدِ نِ الْخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ فِيْ حَدِيْثِ رُؤْيَةِ اللهِ تعالى قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ فَما أَنْتُمْ بِاَشَدَّ لِيْ مُنَاشَدَةً فِي الْحَقِّ قَدْ تَبَيَّنَ لَكُمْ مِنَ الْمُؤْمِنِ يَوْمَئِذٍ لِلْجَبَّارِ فَإِذَا رَأَوْا أَنَّهُمْ قَدْ نَجَوْا فِيْ إِخْوَانِهِمْ ، يَقُوْلُوْنَ رَبَّنَا إِخْوَانُنَا كَانُوْا يُصَلُّوْنَ مَعَنَا وَ يَصُوْمُوْنَ مَعَنَا وَ يَعْمَلُوْنَ مَعَنَا ، فَيَقُوْلُ اللهُ تَعَالَى اِذْهَبُوْا فَمَنْ وَجَدْتُّمْ فِيْ قَلْبِهِ مِثْقَالَ دِيْنَارٍ مِنْ اِيْمَانٍ فَأَخْرِجُوْهُ ، وَ يُحَرِّمُ اللهُ صُوَرَهُمْ عَلَى النَّارِ، فَيَأْتُوْنَهُمْ وَ بَعْضُهُمْ قَدْ غَابَ فِي النَّارِ إِلَى قَدَمِهِ وَ إِلَى أَنْصَافِ سَاقَيْهِ ، فَيُخْرِجُوْنَ مَنْ عَرَفُوْا ثُمَّ يَعُوْدُوْنَ . فَيَقُوْلُ اذْهَبُوْا فَمَنْ وَجَدْتُّمْ فِيْ قَلْبِهِ مِثْقَالَ نِصْفِ دِيْنَارٍ فَأَخْرِجُوْهُ ، فَيُخْرِجُوْنَ مَنْ عَرَفُوْا ثُمَّ يَعُوْدُوْنَ . فَيَقُوْلُ اذْهَبُوْا فَمَنْ وَجَدْتُّمْ فِيْ قَلْبِهِ مِثْقَالَ ذَرَّةٍ مِنْ إِيْمَانٍ فَأَخْرِجُوْهُ ، فَيُخْرِجُوْنَ مَنْ عَرَفُوْا.)) مُتَّفَقٌ عَلَيْهِ

1) సహీహ్ సుననె ఇబ్నెమాజ 2799వ హదీసు
2) సహీహ్ సుననె తిర్మిజీ 2438వ హదీసు

https://teluguislam.net



హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) దైవదర్శనానికి సంబంధించిన హదీసులో దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారని తెలియజేశారు:

ఈ రోజు మీరు ఒక హక్కు గురించి నన్ను ఎంత గట్టిగా అడుగుతారో, ప్రళయదినాన విశ్వాసులు తమ సోదరుల్ని కాపాడుకోవటానికి అంతకంటే గట్టిగా దేవుడ్ని అడుగుతారు. తాము ముక్తిని పొంది ప్రశాంతంగా ఉన్నప్పటికీ నరకంలో పడిపోయిన తమ విశ్వాససోదరుల్ని కాపాడటానికి దేవుడ్ని పరిపరి విధాలా ప్రార్థిస్తారు! "ప్రభూ! మా ఈ సోదరులు మాతోపాటు నమాజ్ చేస్తుండేవారు; ఉపవాసాలు పాటిస్తూ ఉండేవారు; ఇతర పుణ్యకార్యాలు కూడా చేస్తుండేవారు. (కనుక వీరిని క్షమించు)" అని వేడుకుంటారు.

దేవుడు వారి వేడుకోలును మన్నించి, "సరే వెళ్ళండి. మనసులో ఒక దీనారు అంత విశ్వాసం ఉన్నవారిని సయితం నరకం నుండి బయటకు తీసుకొని రండి" అని అంటాడు. అప్పుడు వారు నరకంలో ఉన్న తమ విశ్వాససోదరుల్ని రక్షించటానికి వారి దగ్గరికి వెళ్తారు. వారిలో కొందరు పాదాల వరకు, మరికొందరు పిక్కల వరకు మంటల్లో చిక్కుకొని ఉంటారు. మంటలు ఆ పాపాత్ముల ముఖాలను మాడ్చకుండా దేవుడు అగ్నిని నిషేధించి ఉంటాడు. దాంతో విశ్వాసులు తాము గుర్తించిన వారినందర్నీ నరకం నుండి రక్షించి తీసుకొని వెళ్తారు.

ఆ తర్వాత మళ్ళీ దేవుని సన్నిధికి వెళ్ళి నరకంలో ఉన్న సోదర విశ్వాసుల గురించి సిఫారసు చేస్తారు. అప్పుడు దేవుడు, "సరే వెళ్ళండి. మనసులో అర్థదీనారంత విశ్వాసం ఉన్న వారిని కూడా నరకం నుండి బయటికి తీసుకొచ్చుకోండి" అంటాడు. వారు వెళ్ళి తాము గుర్తించగలిగిన వారినందర్నీ నరకం నుండి బయటికి తీస్తారు. తరువాత మళ్ళీ దేవుని దగ్గరకు వెళ్ళి విన్నవించుకుంటారు. అప్పుడు కూడా దేవుడు "సరే వెళ్ళండి. మనసులో ఆవగింజంత విశ్వాసమున్న వారిని కూడా నరకం నుండి బయటికి తీసుకొచ్చు కోండి" అని అంటాడు. వారు మూడవసారి వెళ్ళి తాము గుర్తించగలిగిన వారినందర్నీ నరకం నుండి బయటకు తీసి రక్షిస్తారు. (బుఖారీ -ముస్లిం)★

**42వ అంశం :** ఉపవాస వ్రతం, దివ్యఖురాన్ పారాయణం ప్రళయదినాన సిఫారసు చేస్తాయి.

عَنْ عَبْدِ اللّٰهِ بْنِ عَمْرٍو رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ رَسُولَ اللّٰهِ ﷺ قَالَ
((الصِّيَامُ وَالْقُرْآنُ يَشْفَعَانِ لِلْعَبْدِ يَوْمَ الْقِيَامَةِ يَقُولُ الصِّيَامُ أَيْ رَبِّ مَنَعْتُهُ
الطَّعَامَ وَالشَّهَوَاتِ فَشَفِّعْنِي فِيهِ وَيَقُولُ الْقُرْآنُ مَنَعْتُهُ النَّوْمَ بِاللَّيْلِ فَشَفِّعْنِي فِيهِ
قَالَ فَيُشَفَّعَانِ)) رَوَاهُ أَحْمَدُ وَالطَّبَرَانِيُّ (صحيح)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ఉపవాసం మరియు ఖురాన్ (ఈ రెండూ కూడా) ప్రళయదినాన దాసుని గురించి సిఫారసు చేస్తాయి. ఉపవాసం ఇలా అంటుంది. "ప్రభూ! నేను ఈ దాసుణ్ణి

★ అల్లూలు వల్ మర్జాన్, మొదటిభాగం-115వ హదీసు.

https://teluguislam.net


అన్నపానీయాల నుండి, మనోవాంఛలు తీర్చుకోవటం నుండి ఆపి వుంచాను. కనుక ఇతని విషయంలో నీవు నా సిఫారసుని ఆమోదించు". తర్వాత ఖురాన్ ఇలా విన్నవించు కుంటుంది: "ప్రభూ! నేను ఈ దాసుణ్ణి (నమాజుల కోసం) రాత్రిళ్ళు నిద్రపోకుండా ఆపి ఉంచాను. కనుక ఇతని విషయంలో నీవు నా సిఫారసును ఆమోదించు."

ఆ విధంగా వారిరువురి సిఫారసూ ఆమోదించబడుతుంది.

(అహ్మద్, తబ్రానీ-సహీహ్)[1]

గమనిక: ఈ శీర్షికకు సంబంధించిన మరో హదీసు 52వ అంశం క్రింద ఉంది.

**43వ అంశం:** సూరె బఖర, సూరె ఆలిఇమ్రాన్‌లు తమల్ని పఠించినవారి గురించి సిఫారసు చేస్తాయి.

عَنِ النَّوَاسِ بْنِ سَمْعَانَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ سَمِعْتُ النَّبِيَّ ﷺ قَالَ يُؤْتَى بِالْقُرْآنِ يَوْمَ الْقِيٰمَةِ وَ أَهْلِهِ الَّذِيْنَ كَانُوْا يَعْمَلُوْنَ بِهِ تَقْدُمُهُ سُوْرَةُ الْبَقَرَةِ وَ آلُ عِمْرَانَ كَأَنَّهُمَا غَمَامَتَانِ أَوْ ظُلَّتَانِ سَوْدَاوَانِ بَيْنَهُمَا شَرْقٌ أَوْ كَأَنَّهُمَا فِرْقَانِ مِنْ طَيْرٍ صَوَافَّ تُحَاجَّانِ عَنْ صَاحِبِهِمَا . رَوَاهُ مُسْلِمٌ

దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా చెబుతుండగా తాను విన్నానని హజ్రత్ నవ్వాస్ బిన్ సమ్ఆన్ (రజి) తెలియజేశారు: ప్రళయదినాన దివ్యఖురాన్ మరియు దాని ఆదేశాలను ఆచరించేవారు (దైవసన్నిధికి) వస్తారు. సూరె బఖర, సూరె ఆలి ఇమ్రాన్‌లు (జ్యోతి రూపంలో) వారి ముందు నడుస్తుంటాయి. అవి, రెండు మబ్బుతునకల్లా లేక మధ్యనుంచి వెలుగును విరజిమ్ముతున్న రెండు ఛాయల్లాగా ఉంటాయి. లేక బారులు తీరి విహరిస్తున్న రెండు విహంగపంక్తుల్లాగా ఉంటాయి. అవి తమల్ని పఠించిన వారి తరఫున (దేవుని సన్నిధిలో) వాదిస్తాయి. (ముస్లిం)[2]

**44వ అంశం:** సూరె ముల్క్ కూడా తనను పఠించిన వారి గురించి సిఫారసు చేస్తుంది.

عَنْ اَبِىْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ (( إِنَّ سُوْرَةً فِي الْقُرْآنِ ثَلاثُوْنَ آيَةً شَفَعَتْ لِرَجُلٍ حَتّٰى غُفِرَلَهُ وَ هِيَ تَبَارَكَ الَّذِىْ بِيَدِهِ الْمُلْكُ
رَوَاهُ اَحْمَدُ وَ التِّرْمِذِىُّ وَ اَبُوْدَاؤُدَ وَ النَّسَائِيُّ وَ ابْنُ مَاجَةَ (صحيح)

హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: "దివ్యఖురాన్‌లో ముప్ఫై వాక్యాలతో కూడిన ఒక సూరా ఉంది. (ప్రళయదినాన) అది

1) అల్‌బానీ గారి సహీహ్ తర్‌గీబ్ వత్తర్‌హీబ్-973
2) సహీహ్ ముస్లిం ఖురాన్ మహిమోన్నతల ప్రకరణం

https://teluguislam.net


తనను పఠించినవాని గురించి సిఫారసు చేసి అతనికి క్షమాభిక్ష లభించేలా చేస్తుంది. అది "తబారకల్లజీ బియదిహిల్ ముల్కు........"సూరా.

(అహ్మద్, తిర్మిజీ, అబూదావూద్, నసాయి, ఇబ్నెమాజా-సహీహ్)[1]

**45వ అంశం :** మూడుసార్లు నరకం నుండి శరణువేడుకునే వారి గురించి స్వయంగా నరకమే సిఫారసు చేస్తుంది.

**46వ అంశం :** మూడుసార్లు స్వర్గం ప్రసాదించమని అర్థించేవారి గురించి స్వర్గమే సిఫారసు చేస్తుంది.

عَنْ انس بْنِ مَالِكٍ رَضِىَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ ((مَنْ سَئَلَ اللهَ الْجَنَّةَ ثَلاَثَ مَرَّاتٍ قَالَتِ الْجَنَّةُ ((أَللّٰهُمَّ أَدْخِلْهُ الْجَنَّةَ )) وَ مَنِ اسْتَجَارَ مِنَ النَّارِ ثَلاثَ مَرَّاتٍ قَالَتِ النَّارُ ((أَللّٰهُمَّ أَجِرْهُ مِنَ النَّارِ)) رَوَاهُ ابْنُ مَاجَةَ (صحيح)

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ఎవరయినా మూడుసార్లు దేవుణ్ణి స్వర్గం ప్రసాదించమని కోరుకుంటే స్వర్గం అతని కోసం ప్రార్థిస్తూ, "దేవా! ఇతన్ని స్వర్గంలోకి ప్రవేశింపజెయ్యి" అని అంటుంది. ఎవరయినా మూడు సార్లు నరకం నుండి శరణు వేడుకుంటే, అందుకు నరకం అతని కోసం ప్రార్థిస్తూ, "దేవా! ఇతన్ని నరకం నుండి కాపాడు" అని అంటుంది. (ఇబ్నెమాజా-సహీహ్)[2]

---

1) సహీహ్ సుననె ఇబ్నెమాజా 3786వ హదీసు

2)సహీహ్ సుననె ఇబ్నెమాజా 4340వ హదీసు